క్లుప్తంగా

ఉపాధి పనులు నిర్వీర్యం



ములుగు రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అన్నారు. మంగళ వారం మండలంలోని బండారుపల్లి శివారులో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గత సంవత్సరం ఉపాధి పనులు చేసిన కూలీలకు నేటివరకు డబ్బులు చెల్లించకపో వడం దారుణమన్నారు. పని ప్రదేశాలలో తాగునీటి సౌకర్యం, టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. కూలీ లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సముద్రాల వెంకటేశ్వర్లు, సురేష్, కిరణ్, రాజు, పూర్ణచారి, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

కూలీ కూతురు మండల టాపర్

వాజేడు: రోజువారీ కూలీకి వెళ్తేనే పూట గడు స్తుంది. అలాంటి వారి కూతురు 1000 మార్కు లకు 962 మార్కులను సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండల పరిధిలోని ఏడ్జె ర్లపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన నాంపెల్లి సాంబశివరావు, సుజాతల కూతురు వైష్ణవి కేజీబీవీలో ఇంటర్ చదివింది. ఇంటర్ వరకూ తల్లిదండ్రులు అష్ట కష్టాలు పడి చదివించారు. కాగా, తనకు ఎంబీబీఎస్ చదువాలని కోరిక ఉన్నట్లు వైష్ణవి తెలిపారు. ప్రస్తుతం ఎంసెట్‌కు ప్రిపేర్ అవుతున్నట్లు తెలిపారు.

ఈదురు గాలుల బీభత్సం



వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలో మం గళవారం సాయంత్రం ఈదురుగాలులు బీభ త్సం సృష్టించాయి. అకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులతో మండల కేంద్రంలోని పలుచోట్ల చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురు గాలులు బీభత్సం సృష్టించినప్పటికీ వర్షం నామమాత్రంగానే పడింది. ఈదురుగాలులు, అకాల వర్షాల కారణంగా రైతులు కలవరపడు తున్నారు. ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతు లు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

పరామర్శ



ఎస్ఎస్‌తాడ్వాయి: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడిన ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్యను తాడ్వాయి తహ సీల్దార్ శ్రీనివాస్ మంగళవారం పరామర్శిం చారు. గాయం నుంచి త్వరగా కోలుకొని ప్రజలకు సేవలందించాలని కోరారు. డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబు, అలేటి జైపాల్‌రెడ్డి. చెట్టుపల్లి రామకృష్ణ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్హర్: మండలంలోని కొండంపేట, చిగురుప ల్లి, పాతరుద్రారం గ్రామాల్లో తాడిచర్ల సహ కార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశ్‌రావు మంగళ వారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అడ్డూరి కుమా రస్వామి, పగడాల ధనలక్ష్మి నారయణ, వైస్ ఎంపీపీ బడితెల స్వరూప రాజయ్య, ఎంపీటీసీ ఏనుగు నాగమణి లక్ష్మణ్, పీఏసీఎస్ డైరెక్టర్లు బొమ్మ రమేష్‌రెడ్డి, సంగెం రమేష్, రైతులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు

కాటారం: తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మంగళవారం మద్దతు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వం టావార్పు చేపట్టారు. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలిపారు. సమ్మె చేస్తున్న జేపీఎస్‌లను ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తెప్పెల దేవేందర్‌రెడ్డి, అంగజాల అశోక్, కోడి రవికుమార్, బీజేపీ రాష్ట్ర నాయ కుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

ములుగు: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదల అయిన ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చూపారు. ఎం ఎల్‌టీ ద్వితియ సంవత్సర తరుపున నాగ సింధు 951, ఎంపీసీ విభాగంలో వెన్నెల 946, సీఈసీ విభా గంలో సమార 843, మొదటి సంవత్సరంలో ఎంపీ సీ విభాగంలో శ్రీతన్ 430, ఎంఎల్‌టీ విభాగంలో 433, సిరికల్చర్ విభాగంలో రవీదర్ 444 మార్కు లు సాధించినట్లు ప్రిన్సిపల్ వెంకన్న తెలిపారు.

ఏటూరునాగారం: ఏటూరునాగారం గిరిజన గురు కుల రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్‌లో 108 మందికి గాను 96 మంది ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 120 మందికి 114 మంది ఉత్తీర్ణత పొందారు. ఈ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న భానోతు అరుణ్‌కు 944 మార్కులు వచ్చాయని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరాజు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో బీపీసీ మోక్షిత 947 సాధిం చింది. అలాగే కస్తూరిబా గాంధీ పాఠశాలకు చెం దిన 11 మంది పరీక్షలు రాయగా 10 మంది ఉత్తీర్ణత పొందినట్లు కేజీబీవీ ఎస్ఓ పీవైలక్ష్మి తెలిపారు. కోడి దివ్యభారతికి 440 మార్కులకు 385 వచ్చాయన్నారు. ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవ త్సరంలో 83 శాతం ఉత్తీర్ణతతో కళాశాల అగ్రస్థానం లో నిలిచింది. ఎంపీసీలో 915 మార్కులతో ఎం డి.అఫ్రీన్, బైపీసీలో 950 మార్కులతో జాన్ వెస్లీ, సీఈసీలో 815 మార్కులతో టీ.సందీప్, హెచ్ ఈసీలో 682 మార్కులతో ఎస్.సాయి వంశీ కళాశాల టాపర్లుగా ని లిచారు. ఇంటర్ ప్రథమ సవ త్సరంలో 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీ సీలో 432 మార్కులతో సాయి మిథున్ ప్రథమ స్థానంలో నిలిచారు. బీపీసీలో 385 శృతి, సీఈసీలో 314 అయేషా, హెచ్ఈసీలో అనిల్ 344 మార్కులు సాధించారు.



వైష్ణవి, 962



జాన్ వెస్లి 950



మోక్షిత, 947



అరుణ్, 944



ఎం రవీందర్, 900



నాగజ్యోతి, 485/500

వెంకటాపురం(ఎం): మండలంలోని జవహర్‌నగర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితియ సంవత్సరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 97.2శాతం, ద్వితీయ సంవ త్సరంలో 96.8 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరంలో మొత్తం 72 మంది విద్యార్థులకు గాను 70 మంది, ద్వితియ సం వత్సరంలో 94 మంది విద్యార్థులకు గాను 91 మం ది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ప్రథమ సం వత్సం ఎంపీసీలో సదా అభిరామ్‌కు 432 మార్కు లు రాగా, బీపీసీలో రెడ్డి సామ్యకు 419 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో దీక్షితకు 962, బీపీసీ లో కావ్యశ్రీకి 938 మార్కులు వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

వాజేడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతీభ చాటారు. ద్వితీయ సంవత్సరంలో 85.57, మొదటి సంవత్సరంలో 84.81 శాతం ఉత్తీర్ణత సాధించారు. కళాశాల టాపర్‌గా 900 మార్కులతో బైపీపీ నుంచి ఎం రవీందర్ నిలిచాడు. ఎంపీసీ నుంచి లక్ష్మిప్రియ 895 మార్కులు సాధించింది. సీఈసీ నుంచి దీక్ష కుమార్ 763, హెచ్ఈసీ నుంచి విష్ణు 595 మార్కు లు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీపీ నుంచి నాగ శంఖర్ 401, బైపీసీ నుంచి యాలం తమున 393, సీఈసీ నుంచి ఎస్ కల్యాణి 323, హెచ్ఈసీ నుంచి జె క్రాంతి కుమార్ 284 ఆయా గ్రూపుల్లో టాపర్లుగా నిలిచారు.

కేజీబీవీ విద్యార్థుల ప్రతీభ

మండల పరిధిలోని జంగాపల్లి కేజీబీవీ విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సత్తా చాటారు. ఏడుగురు విద్యార్థులకు 900 మార్కులకు వచ్చాయి. మండల పరిధిలోని ఏడ్జర్లపల్లికి చెందిన నాంపల్లి వైష్ణవి 962 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది. అలాగే భార్గవికి 950, రామెళ్ల హరితకు 946, లొడిగె నందినికి 942, తెల్లం హరితకు 931, రామెళ్ల వైష్ణవికి 918, ఒలేటి కీర్తనకు 915కు మార్కులను సాధించారు. మొదటి సవత్స రంలో పూసూరుకు చెందిన నాగజ్యోతి 485 మార్కు లతో మండల టాపర్‌గా నిలిచింది.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



రాజు కుటుంబాన్ని పరామర్శిస్తున్న సీతక్క

ఎస్ఎస్ తాడ్వాయి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఏటూరునాగారం ఎస్సై2 ఇంద్రయ్యతో పాటు కాటాపూర్ గ్రామానికి చెందిన చెట్టుపల్లి రాజు మృ తి చెందగా ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. మంగ ళవారం మండలంలోని కాటాపూర్ గ్రామంలోని చెట్టుపల్లి రాజు కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్, పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోని కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. అదే గ్రామానికి చెందిన చిన్న లక్ష్మయ్య కుమారుడు ఇటీ వల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామ ర్శించారు. అనంతరం గంగారంలోని కుండూరి నరే ష్ తండ్రి మల్సూరి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సీతక్క పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముజాఫర్ హుసేన్, వైస్ చైర్మన్ లాలయ్య, సర్పం చులు కళ్యాణి, ఇర్స సునిల్ దొర, డైరెక్టర్లు సిద్దిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కోడి సతీష్, నాయకు లు అబీద్ హుసేన్, మేడిశెట్టి ఆనందం, పులి రవి, పట్నాటి సత్యం, లక్ష్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గొత్తికోయలతో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

ఎస్ఎస్‌తాడ్వాయి: అపరిచితులకు ఆశ్రయం కల్పిం చొద్దని ఎస్సై వెంకటేశ్వరరావు గొత్తికోయలకు సూచించారు. మంగళవారం మండలంలోని బయ్య క్కపేట సమీపంలోని గొత్తికోయగూడెంలో కమ్యూ నిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గూడెం లోని గొత్తికోయల కుటుంబ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వరరావు గొత్తికోయలతో మాట్లాడుతూ.. అసాంఘిక శక్తు లకు ఆశ్రయం ఇవ్వొద్దన్నారు. ఛతీస్‌గఢ్ రాష్ట్రం నుం చి కొత్తగా వచ్చిన వారి వివరాలను తెలిపాలన్నారు. అనుమానిత వ్యక్తుల సంచారంపై పోలీసుకు సమా చారం అందించాలని సూచించారు. బడీఈడు పిల్ల లను బడీలో చేర్పించి చదివించాలన్నారు. చుదువు తోనే సమాజంపై అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై శ్రావణ్‌కుమార్, సీవిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన



నగర సంకీర్తనకు హాజరైన సీఐ రంజిత్ కుమార్

ములుగు: ములుగు పట్టణకేంద్రంలోని సీతారా మాంజనేయ స్వామి దేవస్థానం శ్రీక్షేత్రం హను మాన్ మాలాధారణ స్వాములు మంగళవారం నగర సంకీర్తన, హనుమాన్ శోభాయాత్రను ఘనం గా నిర్వహించారు. హనుమాన్ చిత్రపటాన్ని భక్తి శ్రద్ధలతో అలంకరించి పట్టణ పురవీధుల మీదుగా యాత్రను చేపట్టారు. భక్తులు ఎదురుగా వచ్చి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. హారతి, పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. నగర సంకీర్తనకు సీఐ రంజిత్‌కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హనుమాలాధారులు శెట్టి శ్రీను, కం దికొండ కుమార్, బత్తిని అనిల్, వెంకటేశ్, గోపి, బై కాని వేణు, సాంబయ్య, రాజు, మహేశ్, నరేశ్, మి థున్, రవి, మహేందర్‌కుమార్, వేణు, ఉదయ్, రా జు, ప్రభు, రవి, రంజిత్, లక్కీ, కృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



హోమం నిర్వహిస్తున్న గ్రామస్తులు

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని రామాల యంలో రెండో రోజు బ్రహ్మోత్సవాలు కొనసా గాయి. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి నిత్యారాధన, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణము, నవ కలశస్నపనము పూజలను ఆలయ అర్చకుడు ముడుంబా రఘునాథచార్యులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన హోమం లో ఆలయ చైర్మన్ నరేడ్ల భాస్కర్ దంపతులు, సర్పంచ్ మెడబోయిన అశోక్ దంపతులు, ఎంపీటీ సీ పోషాల అనిత వీరమల్లు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు పల్నాటి రమేష్, మిల్కూరి ఐలయ్య, చింతిరెడ్డి రమ ణారెడ్డి, బూర సమ్మయ్య, రామిడి లక్ష్మారెడ్డి, అం చూరి సతీష్, ల్యాగల సాంబయ్య పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి



ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

ములుగు రూరల్: అకాల వర్షాల కారణంగా పం టలు నష్టపోయిన రైతులకు పరిహారం అందిం చాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళ వారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనం తరం కలెక్టర్ కృష్ణా ఆదిత్యకు వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పం టలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాలకు నష్టపోయిన పం టలకు క్వింటాకు మొక్కజొన్నకు రూ.20వేలు, వరి పంటకు 25వేలు, మిర్చి పంటకు రూ.50వేలు, పత్తి పంటకు రూ.40వేలు, పండ్లతోటలకు రూ.75 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పోడు రైతులకు పట్టాలు అందిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ, బొమ్మిడి సాంబయ్య, నరసింహరాములు, రాజన్న, వెంకన్న, పద్మక్క, రాజయ్య, నర్సయ్య, భద్రన్న, దుర్గయ్య, లాలు, రమ, మౌనిక పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

మల్హర్: మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెం దిన వెన్నపురెడ్డి రాంరెడ్డికి రూ.60 వేలు, ధారవత్ కిషన్‌కు రూ.28వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మం జూరయ్యాయి. దీంతో బీఆర్ఎస్ నాయకులు మం గళవారం లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పం చాయతీ పరిధిలోని గాలి దుమారానికి దోమల కొమురయ్య, జాగరి ఎర్రయ్య, చిన్న ఓదెలు చెం దిన ఇళ్ల పైకప్పు ధ్వంసం కాగా వారిని పరామర్శిం చి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు చంద్రకళ, సర్పంచ్ లు లింగమూర్తి, కుమారస్వామి, రాజేశ్వరి కొత్తెర సాల, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, నాయకులు తాజొద్దీన్, రాజయ్య, యశోధ, రామయ్య, సుమన్, రమేష్, నరేష్ తదిత రులు పాల్గొన్నారు.

మహాముత్తారంలో..

మహాముత్తారం: మండలంలోని కిష్టాపూర్ గ్రామా నికి చెందిన సాహితి అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్ప త్రిలో చికిత్స పొందుతుంది. దీంతో ఆర్థిక సాయం కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60వేల విలువ గల చెక్కు మంజూరైంది. ఈ మేరకు చెక్కును మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సాహితి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీజెడ్పీటీసీ మందల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ మెంద వెంక టస్వామి, మహాముత్తారం ఎంపీటీసీ శ్రీపతి సురే ష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు ఉన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ అందజేత



బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న సీఐ, ఎస్సై

వెంకటాపురం(ఎం): మండలంలోని నారాయ ణపూర్ గ్రామానికి చెందిన మేకల రవి తన మొబైల్ ఫోన్‌ను జమ్మికుంట పరిధిలోని ఇల్లంత కుంట దేవాలయంలో ఈ నెల 5న పోగుట్టుకు న్నాడు. ఈ మేరకు వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సీఐ రంజిత్ కుమార్, ఎస్సై తాజుద్దీన్‌లు తెలిపారు. ఎస్పీ గౌస్ఆలం ఆదేశాను సారం జిల్లా ఐటీ కోర్ టీం కు ఫిర్యాదు బదిలీ చేయ గా వారు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా కేసును చేధిం చారు. బాధితునికి మంగళవారం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను తిరిగి అప్పగించినట్లు సీఐ తెలిపారు. బాధితునికి మొబైల్ ఫోన్ తిరిగి అందిం చడంలో కృషిచేసిన సీఐ మేకల రంజిత్ కుమార్, ఎస్సై తాజుద్దీన్, ఐ టీ కోర్ టీం కానిస్టేబుల్స్ జహీ రుద్దీన్, రాజేంద్రప్రసాద్, రహీం, మానస, దివ్య వాణిలను ఎస్పీ అభినందించారు.

వడదెబ్బపై అప్రమత్తత అవసరం



వాజేడు: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ క్రాంతి



వాజేడు: తీమోపాస్ మందు చల్లుతున్న సిబ్బంది

వాజేడు: ఎండలు పెరుగుతుండటంతో ప్రజలు వడ దెబ్బ భారిన పడే అవకాశం ఉందని ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మాతా శిశు సరక్షణ వైద్యాధికారి క్రాంతి తెలిపారు. మం డల పరిధిలోని అరుణాచలపురం, మొట్లగూడెం గ్రామాల్లో మంగళవారం వైద్యశిబిరం నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరంలో బాలింతలు, గర్భిణీలను పరీక్షించి మందులను అందజేశారు. కొంత మంది నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఇంటింటా సర్వే చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. అరు ణాచలపురం, మొట్లగూడెం గ్రామాల్లో ఉన్న మురుగు కాలువల్లో తీమోపాస్ మందును చల్లారు. వైద్య పర్య వేక్షకుడు కోటిరెడ్డి, ఏఎన్ఎమ్ చాయా దేవి, అక్కెమ్మ, అరుణ, సరిత ఉన్నారు.

కూలీలకు నగదు రూపంలో చెల్లించాలి



మాట్లాడుతున్న బొల్లు దేవేందర్

ఎస్ఎస్ తాడ్వాయి: తునికాకు కూలీలకు డబ్బులు అకౌంట్‌లో జమ చేయకుండా నగదు రూపంలో చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మం గళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. ప్రతి సంవత్సరం తునికాకు సీజన్‌ను పం టగా భావించి రాత్రిబవళ్లు కష్టపడి ఆకు సేకరిస్తార న్నారు. వచ్చిన డబ్బులతో ఆర్థిక అవసరాల తీర్చు కుంటారని, ఈ సారి తునికాకు సేకరించిన కూలీల డబ్బులను బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం సరికాదని, ఆ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో డబ్బులు జమచే యడం వల్ల కొర్రీలు పెట్టి బ్యాంకు రుణాల కింద జమ చేసుకుంటారని దీంతో కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే బ్యాంక్ ఖాతాలో జమ చేసే విధానాన్ని రద్దు చేసేందుకు కలెక్టర్ కృషి చేయాలని కోరారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించకుండా విధుల్లో చేరాలని షరతులు విధించి ప్రభుత్వం భయభ్రాం తులకు గురిచేయడం సరికాదన్నారు. ఈ సమావే శంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, సర్పంచ్ ఇర్స సునీల్ దొర, డైరెక్టర్లు యానాల సిద్దిరెడ్డి, జగదీష్, నాయకులు చక్రపాణి, లక్ష్మయ్య, సదానందం, మ హిపాల్, సూర్యనారాయణ, ముత్తయ్య, రామారా వు, సూర్యకాంత్, కొండల్, రవీందర్ పాల్గొన్నారు.

క్రీడలను విజయవంతం చేయాలి



వెంకటాపురం(కెం): మాట్లాడుతున్న బాబు

వెంకటాపురం(కె): సీఎం కప్ క్రీడలను విజయవం తం చేయాలని ఎంపీడీఓ బాబు అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాల యంలో సీఎం కప్ క్రీడలపై సమన్వయ సమావేశా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లా డుతూ ఈ నెల 15 నుంచి క్రీడల్లో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, యామిలి, ఆదిలక్ష్మి, తహసీల్దార్ నాగరాజు, ఏపీఓ అరవిందకుమార్ పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

ఏటూరునాగారం: చీఫ్ మినిస్టర్ కప్ 2023 కార్యక్ర మంలో భాగంగా మండల స్థాయిలో జరిగే ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడల కోసం గ్రామ పంచాయతీ పరిధిలోని క్రీడాకారులు వారి వారి గ్రామ పంచాయతీల్లో పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 ,16 ,17 తేదీల లో ఏటూరునాగారం జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానం లో క్రీడలు నిర్వహిచనున్నట్లు తెలిపారు. నేడు (బుధవారం) ఉదయం తొమ్మిది గంటలలోపు 15నుంచి 36 సంవత్సరములలోపు క్రీడాకారులు వివరాలను గ్రామ పంచాయతీలో నమోదు చేసు కోన్నారు.

పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే చర్యలు



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

ములుగు రూరల్: పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే చర్యలు తప్పని బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు భాదం ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రం లోని ఎంపీపీ గెస్ట్‌హౌస్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లంపల్లి సర్పంచ్ చందా కుమార్ పార్టీ నియమ నిబం ధనలు ఉల్లంఘించినందున జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ మల్లంపల్లి గ్రామ కమిటీ తీర్మానం మేరకు పార్టీ నుంచి తొల గిస్తున్నామని అన్నారు. చందా కుమార్ పార్టీ పేరు చెపుతూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీ పటిష్టతకు భంగం కలిగిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీలు మాచర్ల ప్రభాకర్, గొర్రె సమ్మయ్య, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, ద్రోణాచారి, శ్రీనివాస్‌రెడ్డి, బోయిని రవి, మొర్రి రాజుయాదవ్, రాందాస్, సాగర్, మహేష, గొర్రె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



ఏటూరునాగారం: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని మండ లంలోని చిన్నబోయినపల్లి సమీపంలో మంగళ వారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల గ్రామానికి చెందిన కోట సూరిబాబు వరం గల్ నుంచి చర్లకు ఏటూరునాగారం మీదుగా వెళ్తుండగా కారు చెట్టుకు బలంగా ఢీకొంది. సెల్ఫ్ డ్రైవింగ్‌లో ఉన్న కోట సూరిబాబుకు కాలు, చెయ్యి విరిగింది. 108 వాహ నంతో అతడిని ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించారు. కారు ఇం జన్ సైతం ఊడిపోయి బయట పడింది. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలించారు.